క్లుప్తంగా

సీఎం సహాయనిధి చెక్కు పంపిణీ



కల్వకుర్తిరూరల్: మండలంలోని జిల్లెల్ల గ్రామానికి చెందిన ఆంజనేయులుకు సీఎం సహాయనిధి నుంచి రూ.40 వేలు మంజూరయ్యాయి. శనివారం గ్రామంలో లబ్ధిదారుడికి చెక్కును మాజీ సర్పంచ్ రాములు అందజేశారు. సహకరించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి బాధితుడు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రవిగౌడ్, శ్రీకాంత్‌రెడ్డి, శ్యాం సుందర్‌రెడ్డి, శ్రీహరి, భీరయ్య తదితరులు పాల్గొన్నారు.

చారకొండ: మండలంలోని గోకారం గ్రామానికి చెందిన ఇద్దరికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు కొండల్ లబ్ధిదారులకు అందజేశారు. గ్రామానికి చెందిన జక్కుల అక్ కు రూ.60వేలు, శేఖర్‌కు రూ.36వేలు మంజూరు కాగా ఆయన చెక్కులను పంపిణీ చేశారు. నాగేష్, సత్తయ్య, జంగయ్య తదితరులు ఉన్నారు.

కొండారెడ్డిపల్లిలో పశుగణన



బల్మూర్: మండలంలోని కొండారెడ్డిపల్లిలో శనివారం 21వ అఖిల భారత పశు గణన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పశు వైద్య సిబ్బంది గ్రామంలో ఇంటింటికి వెళ్లి పశువుల వివరాలను సేకరించారు. కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ సిబ్బంది నాగేష్, శ్రీను, వెంకటేష్, నర్సింహులు, సిబ్బంది పాల్గొన్నారు.

అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలి



పెద్దకొత్తపల్లి: అపరిచిత వ్యక్తులతో ఆటోడ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలని ఎస్‌ఐ సతీష్ అన్నారు. శనివారం పోలీస్‌స్టేషన్‌లో ఆటోడ్రైవర్లతో సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో గుర్తుతెలియని వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకుని ప్రమాదాలు కొనితెచ్చుకోవద్దని సూచించారు. ఆటోడ్రైవర్లు డ్రైవింగ్ లైసెన్స్ వాటితో పాటు ఆటోకు సంబంధించిన పేపర్లను అందుబాటులో ఉంచుకోవాలని కోరారు. పోలీస్ సిబ్బంది, ఆటోడ్రైవర్లు ఉన్నారు.

ఉపాధ్యాయ సమస్యలపై నిరంతరం పోరాటం

నాగర్‌కర్నూల్‌రూరల్: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతామని తపస్ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు జెంది రాజారెడ్డి అన్నారు. శనివారం స్థానిక శిశుమందిర్ పాఠశాలలో తపస్ ఉపాధ్యాయ సంఘం జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ సీపీఎస్, మెడికల్ బిల్స్, ఈకుబేర్ బిల్స్, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్, 317 జీఓ, బదిలీలు, ప్రమోషన్‌లు ఇతర అంశాలపై రాజీపడమన్నారు. ప్రభుత్వ సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 17న ధర్మాగ్రహ దీక్ష చేపడుతునట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా కోశాధికారి ప్రవీణ్‌రెడ్డి, ప్రచార కార్యదర్శి రాజశేఖర్‌రావు, జిల్లా అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, అనుపతి మల్లికార్జున్, జగదీశ్వర్‌రెడ్డి, బాలరాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్‌రావు, వెంకటేశ్వర్‌రెడ్డి, సతీష్‌కుమార్, భాస్కర్‌గౌడ్, హరికృష్ణప్రసాద్, సభ్యులు పాల్గొన్నారు.

చెంచులకు దుస్తులు పంపిణీ



మన్ననూర్: నల్లమల లోతట్టు అటవీ ప్రాంత గ్రామాలలోని చెంచులకు ప్రిపరేషన్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో దోమలపెంట గ్రామానికి చెందిన మాజీ సైనికుడు ప్రతాప్‌రెడ్డి చేతుల మీదుగా శనివారం దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కుడిచింతలబైలు, సార్లపల్లి, వటువర్లపల్లి, రాయిలేటి పెంట గ్రామాలకు చెందిన 160 చెంచు కుటుంబాల వారికి దుప్పట్లు అందజేశారు. మాజీ ఎంపీటీసీ మల్లికార్జున్, మాజీ ఉప సర్పంచ్ ప్రసాద్, వెంకటయ్య, తిరుపతి, వీరయ్య, శంకర్, శాంతయ్య, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



బిజినేపల్లిలో విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి



లింగాల బాలికల ఆశ్రమ పాఠశాలలో..



వెల్దండ మండలం ఏకలవ్య పాఠశాలలో..

నూతన డైట్ మెనూ ప్రారంభం

సాక్షి, నెట్‌వర్క్: విద్యార్థులకు నాణ్యమైన భోజనం వడ్డించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఇందులో భాగంగా గురుకులాల్లో కాస్మోటిక్, మెస్‌చార్జీల పెంచింది. ఈ మేరకు శనివారం గురుకులాల్లో నూతన డైట్ మెనూను ఎమ్మెల్యేలు, అధికారులు ప్రారంభించారు.

■ బిజినేపల్లి మండల కేంద్రంలోని సోషల్ వేల్ఫేర్ రెసిడెన్సియల్ గురుకుల పాఠశాలలో నూతన డైట్‌ను ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం గురుకులాలను పట్టించుకోలేదని విమర్శించారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీరాములు, ఎంపీడీఓ కథలప్ప, ఎంఈఓ రఘునందన్‌రావు, కళాశాల ప్రిన్సిపాల్ సుమతి, అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



అచ్చంపేట బీసీ గురుకుల పాఠశాలలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

■ అచ్చంపేట పట్టణంలోని మహాత్మాజ్యోతిరావు పూలే బీసీ బాలుర, బాలికల గురుకులాల్లో కాస్మోటిక్, మెస్‌చార్జీల పెంపు నిర్వహించిన ఉత్సవాల్లో ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెంచిన మెస్‌చార్జీలు వెంటనే అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో లింగాల తహసీల్దార్ పాండునాయక్, ఉమామహేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ బీరం మాధవరెడ్డి, మార్కెట్ చైర్మన్ రజిత మల్లేష్, ఏ.గోపాల్‌రెడ్డి, మాజీ ఎంపీపీ ఎం.రామనాథం, మల్‌రెడ్డి వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

■ తెలకపల్లిలోని బాలికల గురుకుల పాఠశాల, మహాత్మాజ్యోతిరావుపూలే బాలికలు, బాలుర పాఠశాలలు, బీసీ బాలుర వసతిగృహం అన్ని హాస్టళ్లలో నూతనంగా అమలు చేస్తున్న డైట్ చాట్‌లను విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి అధికారులు ప్రారంభించారు. 40 శాతం కాస్మోటిక్, మెస్ ఛార్జీలు రూ. 150 పెంచిందని వివరించారు. ప్రత్యేకాధికారి రాంలాల్, తహసీల్దార్ జాకీర్ అలీ, ఎంపీడీఓ శ్రీనివాసులు, ఎంఈఓ శ్రీనివాస్‌రెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



బల్మూరు మండలం కొండనాగులలో..

■ బల్మూరు మండలంలోని కొండనాగుల ఎస్టీ, బీసీ బాలుర వసతి గృహాల్లో ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన మెనూను స్పెషల్ ఆఫీసర్ రాజశేఖర్ పరిశీలించి విద్యార్థులతో కలిసి సహపక్తి భోజనం చేశారు. తహసీల్దార్ శ్రీకాంత్, ఫారెస్ట్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

■ తాడూరు మండల కేంద్రంలోని హాస్టల్‌ల తోపాటు కేజీబీవీ విద్యాలయాలలో ప్రభుత్వం అమలు చేసిన కొత్త మెనూను ఎంపీడీఓ బ్రహ్మాచారి ప్రారంభించారు. కార్యాలయ సిబ్బంది సైకిలాబ్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

■ వెల్దండ మండలంలోని గుండాలలో ఉన్న ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో నూతన డైట్‌మెనునూ ఏఓ శోభారాణి ప్రారంభించి విద్యార్థులతో కలసి సహపంక్తి భోజనాలు చేశారు. ప్రిన్సిపాల్ పర్దీప్‌కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

■ వసతి గృహాలు, గురుకుల పాఠశాలల్లో డైట్, కాస్మోటిక్ చార్జీల పెంపు ఒక వరం లాంటిదని లింగాల ప్రత్యేకాధికారి, ఎంఈఓ బషీర్ అహ్మద్ అన్నారు. హెచ్‌డబ్ల్యూఓలు నిర్లక్ష్యం వహించకుండా కొత్త మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారులు సీతారాంనాయక్, అనిల్, హెచ్‌డబ్ల్యూలు బాలస్వామి, మంగమ్మ, భాగ్యలక్ష్మి, బాలరాజు, శ్రావణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

■ పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో డైట్ చార్జీల చాట్‌ను ఎంఈఓ శ్రీనివాస్‌రెడ్డితో కలిసి ఎంపీడీఓ నాగేందర్ ఆవిష్కరించారు. అనంతరం గురుకుల పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు.

■ కల్వకుర్తి పట్టణంలోని సీబీఎం కళాశాల ఎదురుగా ఉన్న గిరిజన గురుకుల పాఠశాలలో నూతన డైట్ మెనూను శనివారం తహసీల్దార్ ఇబ్రహీం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నూతన మెనూ ప్రకారం భోజనం వడ్డించాలని నిర్వాహకులకు సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనాలను చేశారు. ప్రిన్సిపాల్, టీచర్లు పాల్గొన్నారు.



తెలకపల్లిలో కొత్త డైట్ చాట్ మెనూను పరిశీలిస్తున్న ప్రత్యేకాధికారి రాంలాల్



కల్వకుర్తిలో..

నూతన భవనం నిర్మించాలని మంత్రికి వినతి

కొల్లాపూర్: పట్టణంలోని ప్రభుత్వ బీసీ హాస్టల్‌కు స్వంత భవనం నిర్మించాలని కోరుతూ మంత్రి జూపల్లి కృష్ణారావుకు విద్యార్థి సంఘాల నాయకులు వినతిపత్రం అందజేశారు. బీఎస్‌ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి బి. దాసు, ఎంఎస్‌ఎఫ్ జిల్లా ఇన్‌చార్జ్ రమేష్‌మాదిగ, బీసీ విద్యార్థి సంఘం నాయకులు భరత్‌యాదవ్‌లు శనివారం పట్టణంలో మంత్రిని కలిశారు. అదేవిధంగా ఎస్సీ, ఎస్టీ కళాశాల విద్యార్థుల కోసం నూతన హాస్టల్ భవనాలు నిర్మించాలని కోరారు.

భక్తిశ్రద్ధలతో ఇరుముడి..



లింగాల: మండలంలోని అంబట్‌పల్లి సీతారాంజనేయస్వామి ఆలయం ఆవరణలో శనివారం ఆంజనేయస్వాముల ఇరుముడి భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా గురుస్వాములు జంగయ్య, శ్రీశైలంగౌడు, అరవింద్‌గౌడు, నాగరాజు, వెంకటేష్‌గౌడు ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు కొనసాగాయి. స్వామివారికి అభిషేకాలు, అర్చనలు చేశారు. అనంతరం ఇరుముడిని ఎత్తుకున్న స్వాములు పబ్బతి ఆంజనేయస్వామి మద్దిమడుగు సన్నిధికి తరలివెళ్లారు. భక్తుల సౌకర్యార్థం దాతలు అన్న ప్రసాదాన్ని వితరణ చేశారు.

శనేశ్వరుడికి పూజలు



బిజినేపల్లి: మండలంలోని నందివడ్డెమాన్‌లో శనివారం శనేశ్వరుడికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకుడు గవ్వమఠం విశ్వనాథశాస్త్రి భక్తుల గోత్ర నామార్చనతో తిలతైలాభిషేకం పూజలు చేయించారు. అనంతరం స్థానిక శివాలయంలో శివ లింగాన్ని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలి

మన్ననూర్: వసతి గృహాలలో ఉంటూ విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని గిరిజన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శరత్ కోరారు. అధికారులు వసతి గృహాల బాటలో భాగంగా శనివారం మన్ననూర్‌లోని పీటీజీ పాఠశాల/కళాశాలను ఐటీడీఏ ఇన్‌చార్జ్ పీఓ, డీఎఫ్ఓ రోహిత్‌రెడ్డితో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా స్టోర్ రూమ్, వంట శాల, డైనింగ్ హాల్ పరిశీలించారు. అనంతరం ప్రిన్సిపాల్ గోవర్ధన్, ఉపాధ్యాయులు, సిబ్బంది కొందరు విద్యార్థుల తల్లిదండ్రులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మెస్‌చార్జీలు, కాస్మోటిక్ చార్జీలు పెంచడం సంతోషకరమన్నారు. అంతకుముందు వసతి గృహం, విద్యాబోధనకు సంబంధించిన ప్రభుత్వ నిబంధనలు, సూచనలతో కూడిన 193 పేజీల పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆర్సీఓ కల్యాణి, ఎంపీడీఓ వెంకటయ్య, జీసీసీ మేనేజర్ సంతోష్‌కుమార్, ఏఓ జాఫర్ ఉసేన్, డీఈ వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న శరత్

జిల్లా మహాసభలకు తరలిన నాయకులు



కల్వకుర్తిలో జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న మల్లయ్య

కల్వకుర్తిరూరల్: అచ్చంపేటలో నిర్వహించే జిల్లా మహాసభలకు పట్టణంలోని సీపీఎం కార్యాలయం నుంచి నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. సీపీఎం జిల్లా నాయకుడు మల్లయ్య జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు, కార్మికులు, వ్యవసాయ కూలీలు ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు ఎల్లప్పుడూ పార్టీ అండగా నిలుస్తుందన్నారు. జిల్లా మహాసభలకు తరలిన వారిలో ఆంజనేయులు, కిషోర్, బాలయ్య, యాదయ్య, మంజుల, పద్మ పలువురు ఉన్నారు.

పెద్దకొత్తపల్లి: అచ్చంపేటలో సీపీఎం జిల్లా మూడో మహాసభలకు మండలం నుంచి నాయకులు శనివారం తరలివెళ్లారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి దశరథం మాట్లాడుతూ కార్మికుల, కర్షకుల పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం నిరంతరం పాటుపడుతున్న పార్టీ సీపీఎం మాత్రమేనన్నారు. కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు బాలస్వామి, మల్లయ్య, మద్దిలేటి, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్పస్వామి ఆభరణాల ఊరేగింపు



ఆభరణాలను ఊరేగిస్తున్న అయ్యప్ప భక్తులు

కందనూలు: జిల్లా కేంద్రంలోని అయ్యప్పస్వామి దేవాలయంలో ఈ నెల 17 నిర్వహించే మహా పడి పూజలో భాగంగా శనివారం స్వామి వారి ఆభరణాలు, కలశం, ఉత్సవ విగ్రహాన్ని ఊరేగించారు. పట్టణంలోని సీతారామస్వామి దేవాలయంలో ఆభరణాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణ పురవీధులగుండా అయ్యప్ప స్వామి దేవాలయం వరకు ఊరేగింపు కొనసాగింది. అయ్యప్ప మాలధారులు నృత్యాలు చేస్తూ భక్తిపారవశ్యంలో మునిగారు. మంగళవారం మహాపడిపూజకు భక్తులు అధిక సంఖ్యలో హాజరుకావాలని నిర్వాహకుడు మదనాపురం గోపికృష్ణ కోరారు. దేవాలయ కమిటీ అధ్యక్షుడు పసుపులసుందర్, ప్రధాన కార్యదర్శి కానాపురం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో హోమం

తాడూరు: మండల కేంద్రంలోని కోనొంపు ప్రాంతంలోని అయ్యప్ప స్వామి ఆలయ ఆవరణలో అయ్యప్పస్వాములు హోమం, పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా హోమంతోపాటు భక్తిశ్రద్ధలతో పూజలు చేసి భక్తులకు అన్నదానం చేశారు. ఆదివారం ఇడుముడి కార్యక్రమం ఉంటుందని అయ్యప్పస్వాములు తెలిపారు.

కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే

పెద్దకొత్తపల్లి: యాపట్ల, మర్రికల్, ఆదిరాల గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల సర్వే శనివారం పంచాయతీ కార్యదర్శులు ప్రారంభించారు. ప్రజాపాలనలో ఇళ్ల దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారులకు ఇంటికి వెళ్లి అర్హుల ఫొటోలను ప్రత్యేక మొబైల్ యాప్‌లో అప్‌లోడ్ చేశారు. కృష్ణగౌడ్, సీతారామ్‌నాయక్, సురేష్, అజయ్, జహంగీర్, విష్ణు, కొండల్, శ్రీశైలం, వెంకటేష్, గోపాల్, పాల్గొన్నారు.

తాడూరు: మండల కేంద్రంలో పంచాయతీ కార్యదర్శి పవన్‌కుమార్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఇంటింటా తిరిగి ఆయా కుటుంబాలకు సంబంధించిన వివరాలను సేకరిస్తున్నారు. ఎంపీడీఓ బ్రహ్మచారి సర్వేను పరిశీలించారు. కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు చంద మల్లయ్య, కోటీశ్వర్, సాంబశివుడు తదితరులు పాల్గొన్నారు.

చారకొండ: మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారి ఇళ్లను శనివారం పంచాయతీ కార్యదర్శి గణేష్ సందర్శించి వివరాలను నమోదు చేసుకున్నారు. కార్యదర్శి వెంట మాజీ జెడ్పీటీసీ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకట్‌గౌడ్, మండల అధ్యక్షుడు బాల్‌రాం గౌడ్ నాయకులు తదితరులు ఉన్నారు.



పెద్దకొత్తపల్లి మండలం యాపట్లలో సర్వే చేస్తున్న అధికారులు



తాడూరులో..

బాధిత కుటుంబానికి పరామర్శ

తిమ్మాజీపేట: మండలంలోని పోతిరెడ్డిపల్లిలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లయ్యగౌడ్ తల్లి చంద్రమ్మ శనివారం మృతిచెందింది. విషయం తెలుసుకున్న బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు నాగం శశిధర్‌రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట నాయకులు అర్థం రవి, బాలగౌడ్, ఐతోల్ లక్ష్మయ్య, తిమ్మాజిపేట పాండు, భీముడు ఉన్నారు.

తిమ్మాజీపేట: బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లయ్యగౌడ్ తల్లి చంద్రమ్మ మృతిచెందడంతో శనివారం బాధిత కుటుంబసభ్యులను ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి పరామర్శించారు. అంతకుముందు పలు పార్టీలకు చెందిన నాయకులు మల్లయ్యగౌడ్‌ను పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట మండల అధ్యక్షుడు వెంకట్రామ్‌రెడ్డి, నాయకులు శ్రీనివాస్‌బహదూర్, లక్ష్మీనారాయణ, ఉస్మాన్, భాస్కర్‌రెడ్డి, వివేక్‌రెడ్డి, మాదవులు, భాస్కర్‌గౌడ్, అశోక్‌రెడ్డి ఉన్నారు.

వాహనం టైర్ పేలి డ్రైవర్‌కు తీవ్ర గాయాలు

నాగర్‌కర్నూల్‌రూరల్: పాలమూరు, రంగారెడ్డి, ఎత్తిపోతల టన్నెల్‌లో కాంక్రీట్ మిక్సర్ వాహనం టైర్ పేలడంతో డ్రైవర్‌కు తీవ్ర గాయాలైన ఘటన మండలంలోని ఉయ్యలవాడ సమీపంలో శుక్రవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. స్థానికుల తెలిపిన వివరాల ప్రకారం పాలమూరు, రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా ఉయ్యలవాడ, వట్టెం గ్రామాల మధ్య నిర్మాణంలో ఉన్న టన్నెల్‌లో పనులు నిర్వహిస్తుండగా కాంక్రీట్ మిక్సర్ వాహనం టైర్ పేలి టన్నెల్ గోడకు వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో వాహనం డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు తరలించారు. ఎస్‌ఐ గోవర్ధన్‌ను వివరణ కోరగా ఎలాంటి ఫిర్యాదు అందలేదని తెలిపారు.

శివుని గుట్టపై బోరు డ్రిల్లింగ్



వెల్దండ: మండల కేంద్రంలోని శివునిగుట్టపై పొలాది వెంకట్‌రాములు జ్ఞాపకార్థం అతని కుమారుడు రంగనాథం శనివారం బోరు డ్రిల్లింగ్ చేయించారు. పుష్కలంగా నీరు రావడంతో గ్రామస్తులు, భక్తులు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్యగౌడు, పురుషోత్తంచారి, వెంకటేష్, దేవేందర్, శేఖర్, భరత్‌గౌడు ఉన్నారు.

సొంతఖర్చులతో రోడ్డు మరమ్మతు



చారకొండ: మండలంలోని గోకారం గేట్ నుంచి గ్రామం వరకు మట్టి రోడ్డు అస్తవ్యవస్తంగా తయారైంది. అధికారులు పట్టించుకోకపోవడంతో బీఆర్‌ఎస్ మండల కార్యదర్శి పగడాల ఆంజనేయులు స్పందించి శనివారం సొంత ఖర్చులతో జేసీబీ సహాయంతో మర్మమతు పనులు చేపట్టారు. గుంతలలో మట్టి పోసి చదును చేశారు. రోడ్డుకు ఇరువైపులా కంపచెట్లను తొలగించారు. కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

పేదల ఆరోగ్యానికి ప్రభుత్వం ప్రాధాన్యం

బల్మూర్: పేదల ఆరోగ్యానికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని ఎమ్మెల్యే డా.చిక్కుడు వంశీకృష్ణ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం నూనత అంబులెన్స్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. అచ్చంపేట నియోజకవర్గానికి నూతనంగా మూడు అంబులెన్స్‌లను మంజూరు అయ్యాయన్నారు. నల్లమల ప్రాంతంలో ఉన్న చెంచుల ఆరోగ్యం కోసం సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారన్నారు. డిప్యూటీ డీఎంహెచ్‌ఓ తారాసింగ్, డాక్టర్ విజయలక్ష్మి, ఫార్మసిస్ట్ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్‌గౌడ్, ఆవుల గోవర్ధన్, వెంకటయ్య, ఖాదర్, తవిటి అశోక్, చంద్రమౌళి, పద్మ, మహేష్, విజయ్‌గౌడ్ పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయం

లింగాల: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన కొనసాగిస్తుందని ఎమ్మెల్యే డా.వంశీకృష్ణ అన్నారు. మండల కేంద్రంలో శనివారం ఇందిరమ్మ నమూనా ఇంటి నిర్మాణానికి భూమిపూజ చేశారు. గూడు లేని ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామన్నారు. నాయకులు రంగినేని శ్రీనివాసరావు, నాగేశ్వర్‌రావు, నారాయణగౌడు, రాజునాయక్, లక్ష్మణ్‌నాయక్, వెంకటయ్య, బారీ, శివ, రాజు, ముక్తార్, ఇందిరమ్మ, విజయలక్ష్మి పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌లో 731 కేసుల పరిష్కారం

కొల్లాపూర్: పట్టణంలోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో శనివారం జాతీయ లోక్‌అదాలత్ నిర్వహించారు. మెజిస్ట్రేట్ జ్యోత్స్న గుంటి లోక్ అదాలత్‌లో కేసులను పరిష్కరించారు. కక్షిదారులు రాజీ పడడంతో మొత్తం 731 కేసులు పరిష్కారం అయినట్లు కోర్టు సూపరింటెండెంట్ భోగా హరికృష్ణ పేర్కొన్నారు. కోర్టు పరిధిలోని అన్ని మండలాల పోలీసుస్టేషన్లు, ఎక్సైజ్, బ్యాంకుకు సంబంధించిన కేసులు పరిష్కారం అయినట్లు ఆయన తెలిపారు. లోక్ అదాలత్‌లో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కర్నె శ్రీహరి, న్యాయవాదులు ఉన్నారు.

కల్వకుర్తిలో..

కల్వకుర్తి: పట్టణంలోని సీనియర్ సివిల్ కోర్టులో నిర్వహించిన లోక్‌అదాలత్‌లో 641 పలు కేసులు పరిష్కారమైనట్లు సీనియర్ సివిల్ కోర్టు జడ్జి శ్రీదేవి తెలిపారు. శనివారం కోర్టు ఆవరణలో నిర్వహించిన లోక్‌అదాలత్‌లో జూనియర్ సివిల్ జడ్జి కావ్యతో కలిసి పాల్గొన్నారు. లోక్‌అదాలత్‌లో 116 అడ్మిషన్ కేసులలో రూ.3,79,000ల జరిమానా, 16 కేసులలో రాజీ, 9 పీబీఏ కేసులు పరిష్కారమయ్యాయి. సెకండ్‌క్లాస్ కోర్టు పరిధిలో 500 కేసులలో రూ.2,36,990 ల జరిమానాలు వసూలు అయ్యాయని జడ్జిలు తెలిపారు. కార్యక్రమంలో కోర్టు పరిధిలోని పోలీసులు, కోర్టు సిబ్బంది, కక్షిదారులు పాల్గొన్నారు.



కొల్లాపూర్‌లో హాజరైన జడ్జి జ్యోత్స్న



కల్వకుర్తిలో పాల్గొన్న జడ్జిలు శ్రీదేవి, కావ్య

యువకుడు అదృశ్యం

కోడేరు: మండలంలోని నాగులపల్లి తండాకు చెందిన యువకుడు ముడవత్ ప్రవీణ్ (25) శుక్రవారం బహిర్భూమికి వెళ్లాడు. ఎంతకి రాకపోవడంతో తిరిగి రాకపోవడంతో చుట్టుపక్కల, బంధువుల ఇళ్లలో వెతికినా ఆచూకీ లభ్యం కాలేదు. దీంతో శనివారం ప్రవీణ్ తండ్రి లచ్చనాయక్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

డీఈఓ ఆకస్మిక తనిఖీ

తిమ్మాజీపేట: మండల కేంద్రంతోపాటు బిజినపల్లిలో కస్తూర్బాగాంధీ విద్యాలయాలను శనివారం డీఈఓ రమేష్‌కుమార్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. పాఠశాల పరిసరాలు, స్నానపుగదులు, వంటశాలలను పరిశీలించారు. ఇటీవల ప్రభుత్వం సరాఫరా చేసిన బ్లాంకెట్లను విద్యార్థినులకు అందజేశారు. ఆయన వెంట కేజీబీవీ పర్యవేక్షణ అధికారి శోభారాణి, బిజినేపల్లి తహసీల్దార్ రాములు, ప్రత్యేకాధికారి సుజాత, సిబ్బంది ఉన్నారు.